భరోసా.. బహుదూరం!

- ఆర్బీకేలను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- రేషనలైజేషన్ పేరుతో కుదింపునకు కుట్ర
- ఇప్పటికే 'ఆర్ఎస్కే'ల్లో అందని సేవలు



గొట్లూరులో ఉన్న రైతు భరోసా కేంద్రం

ధర్మవరం రూరల్: గత ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం గ్రామస్థాయిలోనే నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలుత రైతు భరోసా కేంద్రాలను రైతు సేవ కేంద్రాలు మార్చామంటూ ఊదరగొట్టారు. అయితే సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులను అందించకుండా రైతాంగానికి తీవ్ర ద్రోహం చేస్తోంది. రేషనలైజేషన్ పేరుతో ఉన్న వాటిని కుదించేందుకు పన్నాగాలు పన్నుతోంది.

గతంలో గ్రామాల్లోనే రైతులకు సేవలు..

అన్నదాతల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2020లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. రాయితీ విత్తనాలు, ఎరువులు, పంటల సాగుకు అవసరమైన సలహాలు, ఈకేవైసీ, ఈక్రాప్ నమోదు, ధాన్యం కొనుగోలు, పశువులకు దాణా సరఫరా తదితర సేవలను అందించేలా ఆర్బీకేలను తీర్చి దిద్దింది. ఈ క్రమంలో లక్షలాది మంది రైతులకు స్వగ్రామాల్లోనే విశేష సేవలను అందించింది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాయితీ విత్తనాలు ఇవ్వడం మానేసింది. సబ్సిడీపై ఎరువులను తూతూ మంత్రంగా అందించింది. అది కూడా రైతు సేవ కేంద్రాల నుంచి కాకుండా అధిక శాతం ఎరువులు సింగిల్ విండోల ద్వారా విక్రయాలను చేపట్టారు. తాజాగా రేషనలైజేషన్ పేరుతో రైతు సేవా కేంద్రాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టింది. రేషనలైజేషన్ పేరుతో 2వేల ఎకరాలు ఉండే గ్రామాల్లో మాత్రమే రైతు సేవ కేంద్రాలను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియ పూర్తయితే నియోజకవర్గంలో చాలా రైతు సేవా కేంద్రాలు తగ్గిపోనున్నాయి. దీంతో లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడే పరిస్థితులను తీసుకొస్తోంది.

ధర్మవరం నియోజకవర్గంలో రైతు సేవ కేంద్రాల వివరాలు..

మండలం	రైతు సేవా కేంద్రాలు
ధర్మవరం	14
బత్తలపల్లి	11
తాడిమర్రి	10
ముదిగుబ్బ	18

రైతు సేవ కేంద్రాలను కొనసాగించాలి



రైతు సేవ కేంద్రాలను ఇలాగే కొనసాగించాలి. వీటి వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉంది. ప్రధానంగా విత్తనాలు, ఎరువులను మా గ్రామంలోనే పొందే అవకాశం ఉంటుంది. సాగుకు అవసరమైన సలహాలు, అందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారు. వ్యవసాయానికి వెన్నుదన్నుగా ఉండే రైతు సేవా కేంద్రాలను తగ్గిస్తే రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.

– వెంకటరెడ్డి, రైతు, కుణుతూరు

ఎరువులు అందుబాటులో ఉండేవి



గతంలో రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఎరువులు ఉండేవి. ప్రధానంగా రైతులకు కావాల్సింది ఎరువులే కదా! వాటి కోసమే రైతు సేవా కేంద్రాలపై రైతులు ఆధారపడుతుంటారు. గ్రామాల్లోనే రైతులకు సేవలు అందిస్తున్న ఇలాంటి భరోసా కేంద్రాలు మూత పడకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

– సాకే కుళ్లాయప్ప, రైతు, మోదుగులకుంట

క్లుప్తంగా

పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ


సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ ఫైరోజాబేగం

కదిరి అర్బన్: పట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డీఎంహెచ్‌ఓ ఫైరోజా బేగం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని డాక్టర్ల హాజరు పట్టికను పరిశీలించారు. అలాగే కాన్పుల వార్డును పరిశీలించారు. ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్‌ను జాగ్రత్తగా మెయిన్‌టెయిన్ చేయాలని ఆదేశించారు. ఓపీలో డాక్టర్ కచ్చితంగా ఉండాలన్నారు. ప్రభుత్వాస్పత్రిలో కాన్పులశాతం పెరిగేలా గర్భిణుల్లో చైతన్య తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వినోద్‌కుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

ముదిగుబ్బ: మలకవేమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం డీఎంహెచ్‌ఓ ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, వాక్సిన్, ఓపీ రూమును, లేబర్ రూమును పరిశీలించారు. డాక్టర్ నాగేంద్ర నాయక్, డాక్టర్ వీటీ రోజా, ఎంపీహెచ్ఈఓ వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

నృసింహుని సన్నిధిలో జీఎస్టీ ఏసీ


శ్రీవారి జ్ఞాపికను అందుకుంటున్న జీఎస్టీ సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి

కదిరి: ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామిని శనివారం జీఎస్టీ సహాయ కమిషనర్ డి.శ్రీనివాసరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వీరికి తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, ఆడిటర్ తబ్రేజ్, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి

బత్తలపల్లి: పోట్లమర్రి, వేల్పుమడుగు, గుమ్మల్లకుంట, విశ్వనాథపురం, మాల్యవంతం, సంజీవపురం, ఎం.చెర్లోపల్లి, ముష్టూరు, సంగాల తదితర గ్రామాల్లో శనివారం హనుజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాల్లో గణపతి పూజ, క్షీరాభిషేకం, సహస్ర నాగవల్లి పూజ, శ్రీహరి వాయుస్తుతితో తేనేభిషేకం, ఆకు పూజ, వడమాల, ఆంజనేయస్వామి మహాత్యం ప్రవచనం చేపట్టారు. ఆయా గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు. చిన్నారుల చెక్కభజన ఆకట్టుకుంది. సంగాలలో సర్పంచు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

తలుపుల : మండల కేంద్రంలోని కదిరి– బత్రేపల్లి రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంజనేయునికి ఉదయం ఆకుపూజ, పంచామృతాభిషేకం, అనంతరం పూజలు చేపట్టారు.

టీడీపీ కార్యకర్తను అరెస్ట్ చేయాలి


ఏఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. న్యామద్దెల గ్రామానికి చెందిన మోహన్ అనే టీడీపీ కార్యకర్త హిందూపురం మండలం ముద్దిరెడ్డిపల్లిలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. శుక్రవారం వైఎస్ జగన్‌ను దూషిస్తూ చేసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్త మోహన్‌ను అదుపులోకి తీసుకుని శిక్షించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా జనరల్ సెక్రటరీ రామక్రిష్ణారెడ్డి కోరారు. కార్యక్రమంలో నాయకులు పవన్‌కుమార్‌రెడ్డి, నగేష్, బొగ్గుకిష్ట, శ్రీనివాసరెడ్డి, న్యామద్దెల గ్రామానికి చెందిన పలువురు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

నల్లమాడ: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ (ఆర్‌సీపీ) ఆధ్వర్యంలో శనివారం నల్లమాడ బస్టాండ్ కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పేదలపై పన్నులు, ధరల భారం మోపమంటూ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఎన్డీయే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపడం విచారకరమన్నారు. ఆర్‌సీపీ మండల కార్యదర్శి మగ్గం చంద్ర, నాయకులు వెంకటయ్య, సుధాకర, ముత్యాలు, రాజు పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

ధర్మవరం: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు జేవీ రమణ, అయూబ్‌ఖాన్, ఆదినారాయణ, హైదర్‌వలి, బీఎస్పీ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం బయట ముస్లింలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు సీఐటీయూ, బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. జామియా మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ కేబుల్ చోరీ

బత్తలపల్లి: నల్లబోయనపల్లిలో శుక్రవారం రాత్రి వ్యవసాయ మోటర్ల కేబుల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు గ్రామానికి చెందిన మల్లికార్జునరెడ్డి, దామోదర్‌రెడ్డి, బానం చంద్రశేఖర్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, పృథ్వీనిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకరరెడ్డి, నరసింహారెడ్డి, భరత్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఒక్కో రైతుకు చెందిన 10 నుంచి 15 మీటర్ల కేబుల్‌ను ఎత్తుకెళ్లారన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

పుట్టపర్తి టౌన్: సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టడం, అసభ్యకరంగా కామెంట్లు పెట్టడం వంటి చర్యలతో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే గ్రూప్ అడ్మిన్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ రత్న హెచ్చరించారు. ఈ మేరకు ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలీస్ సైబర్ సెల్ నిరంతర నిఘా ఉంటుందని, అడ్మిన్లు సోషల్ మీడియా గ్రూపులను జాగ్రత్తగా నడుపుకోవాలని సూచించారు.

పాత్రికేయులపై అక్రమ కేసులు తగదు

పుట్టపర్తి టౌన్: సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి మరో ఆరుగురు పాత్రికేయులపై పోలీసులు అక్రమ కేసుల నమోదు చేయడాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జాప్) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సద్దల ఆదినారాయణ, బండి సుబ్రమణ్యం ఖండించారు. ఈమేకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో హరిశ్చంద్ర అనే వ్యక్తి హత్యపై వారి కుటుంబసభ్యుల వివరాల ప్రకారం సాక్షి పత్రికలో వాస్తవాలు ప్రచరించినందుకు కేసు నమోదు చేయడం దారుణమని పేర్కొన్నారు. ఎడిటర్‌తోపాటుమరో ఆరుగురిపై కేసులను ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ధర్మవరం: సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డితోపాటు మరో ఆరుగురు పాత్రికేయులపై ఏపీ పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమని జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలంలో పి.హరిశ్చంద్ర అనే వ్యక్తి హత్యకు సంబంధించి వారి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం సాక్షి పత్రికలో వాస్తవాలు ప్రచురించినందుకు కేసులు నమోదు చేయడంపై ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

'ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేస్తాం'

కదిరి: 'సాక్షి' దినపత్రిక సంపాదకులు ఆర్.ధనుంజయరెడ్డితో పాటు మరో ఆరుగురు పాత్రికేయులపై అక్రమంగా పెట్టిన కేసును ఎత్తివేయాలని ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ చెరువు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీ పోలీసులు పెట్టిన ఈ అక్రమ కేసును తక్షణం ఉపసంహరించుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. దీనిపై ఏపీయూడబ్ల్యూజే తరపున ప్రెస్ కౌన్సిల్‌కు కూడా ఫిర్యాదు చే స్తున్నామని తెలిపారు. పల్నాడు జిల్లాలో జరిగిన ఆ సంఘటనను బాధితుల కథనం ప్రకారం 'సాక్షి' పత్రిక వాస్తవాలు ప్రచురిస్తే ఏకంగా పత్రికా సంపాదకుడిపై కేసు నమోదు చేయడం రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ జరగలేదని, ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనని పేర్కొన్నారు.

గ్రామ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా విశ్వనాథరెడ్డి

పుట్టపర్తి అర్బన్: ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా విశ్వనాథరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామమోహన్ తెలిపారు. శనివారం పుట్టపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు ఓంప్రకాష్, గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి, ట్రెజరర్‌గా శ్రావణ్, అడిషనల్ జనరల్ సెక్రటరీలుగా శ్రీకాంత్, జనార్ధన్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా ధనలక్ష్మి, దివాకర్, రాము, కెంచరాయప్ప, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, చంద్రకాంత్, గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా విజయ్‌నాయక్, ధనుంజయ, విశ్వనాథ్, చంద్రమోహన్, డివిజన్ ఇన్‌చార్జి సెక్రటరీలుగా మహమ్మద్ అలీ, చక్రవర్తి, సుధాకరరెడ్డి, వరదరాజులు, మహిళావిభాగం సెక్రెటరీలుగా త్రివేణి, రిజ్వాన, మమత, పబ్లిసిటీ సెక్రటరీగా సత్య, యోగేశ్వర్, రమణప్ప, సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పలువురికి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట పరామర్శ


యర్రచెరువుపల్లిలో గంగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: మండలంలోని పులగంపల్లి గ్రామానికి చెందిన షేక్ షఫీ(62), యర్రచెరువుపల్లికి చెందిన కొండే గంగిరెడ్డి(58), బొగ్గిటివారిపల్లికి చెందిన రమణ(65) వేర్వేరు కారణాలతో ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం ఆయా గ్రామాలకు వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని, వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు. అలాగే నీరాలవంక తండాలో అనారోగ్యంతో బాధపడుతున్న రాజేంద్రనాయక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పారకల రమణ, మండల మాజీ వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ గంగిశెట్టి, మాజీ సర్పంచ్ కే. రవిచంద్రారెడ్డి, ఎంపీటీసీ మహబూబ్‌బాషా, విజయశేఖర్‌రెడ్డి, కుళ్లాయినాయక్, సి. ఆదినారాయణరెడ్డి, యర్ర సూరి, కమలాకర్ నాయుడు, చంద్రానాయక్, శ్రీరాములునాయక్, లక్ష్మేనాయక్, హైదర్‌వలీ, ప్రసాద్‌నాయుడు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓడీచెరువు: ఇనగలూరు గ్రామానికి చెందిన రహంతుల్లా (32) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం గ్రామానికి చేరుకుని రహంతుల్లా కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన ఎస్‌జీటీ రాజు(68), డబురువారిపల్లికి చెందిన ఎద్దుల చిన్నపరెడ్డి (55), కొండకమర్లకు చెందిన మాజీ డీలర్ శింగనమల బాబు యాదవ్ (38) కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొల్లపల్లికి చెందిన కొండ్రెడ్డి వెంకటరెడ్డి ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకోవడం ఆయన్న పరామర్శించి ఆరోగ్యపరిస్థితిని అతడిగి తెలుసుకున్నారు. కొండకమర్లలో అనారోగ్యంతో బాధపడుతున్న మహేష్‌ను పరామర్శించారు. నాయకులు లక్ష్మీరెడ్డి, రామసుబ్బారెడ్డి, కోళ్ళ క్రిష్ణారెడ్డి, కుర్లి రంగారెడ్డి, వెంకట రంగారెడ్డి, నిస్సార్ అహమ్మద్,గోవర్దన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, హనుమంతరెడ్డి, సర్పంచ్ జగన్‌మోహన్ చౌదరి, ఇద్దే భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: బొంతలపల్లిలో అనారోగ్యంతో బాధ పడుతున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త కేశవ కుమార్తె విజయలక్ష్మిని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ ఈశ్వరయ్య, ఎంపీటీసీ కుళ్లాయప్ప, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పుట్టపర్తి టౌన్: కొత్తచెరువు మండలం బండ్లపల్లికి చెందిన బండి వినోద్ కుమార్తె రిషికా(09) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించింది. మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శనివారం రిషికా చిన్నారి కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గంగన్నను పరామర్శించారు.

ఇంటర్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ


సబాహత్(985) మైథిలి (963) నికితాబాయి (964) మహేష్ (970) సాయిరాం(965) తస్లీమ్(977) కౌసర్ (967) వర్షిత(987) శాంతియ(987) దీక్షిత(465) ఫర్జానా(485) రుచితబాయి(487)


నదియా(465) సంతోష్(989) దినేష్(976)

కదిరి అర్బన్: కాళసముద్రంలో ఉన్న డా. బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయం ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో 100 శాతం, ప్రథమ సంవత్సరం 88.70 శాతం సాధించింది. ఎంపీసీలో మహేష్ 970, బైపీసీలో సాయిరాం 965 మార్కులు సాధించారు. 900పైన 15 మంది విద్యార్థులు, ఫస్టియర్‌లో 400పైన 9 మంది విద్యార్థులు సాధించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 26 శాతం, సెకండిర్‌లో 60 శాతం మంది పాసయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సెకండియర్‌లో 77.5 శాతం, ఫస్టియర్ జనరల్ 52 శాతం, ఒకేషనల్ 97శాతం, ఫస్టియర్ ఒకేషనల్‌లో 81 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో తస్లిమా 977 మార్కులు సాధించింది.

ఫలితాల్లో బ్లూమూన్ విద్యార్థుల ప్రతిభ

సెకండియర్ బైపీసీలో సభాహత్ 985 మార్కులు, ఫిర్దోస్ 952, అప్రా 931, రెడ్డిమన్విత 923 నందిని 916, ఎంపీసీలో మైథిలీ 963, తేజస్వినీ 960, సాయిచరిత 956, సిహాబ 951, మేఘన 938 సీఈసీలో నికితాబాయి 964,నాజియా 947, శ్రీలత 939 మార్కులు సాధించారు. ఫస్టియర్ బైపీసీలో అఖిల 411, అప్సమహిన్ 403, సృజన్‌బాయ్ 396, ఎంపీసీ విభాగంలో భువనేష్ 461, లహరి 452, సీఈసీ విభాగంలో తేజ్‌వర్ధన్ 475, అజీజా 431 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ శివశంకర్ అభినందించారు.

కుమ్మరవాండ్లపల్లి స్పేస్ కళాశాల ఫస్టియర్ విద్యార్థి నదియా ఎంపీసీలో 465 మార్కులు, తాహిద్ 464, బైపీసీలో ఫారిహా అంజుమ్ 424, సాదియా సుల్తానా 421, సీఈసీలో మదిహా 472 సాధించింది. సెకండియర్ ఎంపీసీలో సంతోష్ 989, సానియా 988, బైపీసీలో దినేష్ 976, కౌసర్ 967, సీఈసీలో సుహాన 856 లోకేష్ 836 మార్కులు సాధించారు.

బత్తలపల్లి: ఇంటర్ ఫలితాల్లో రామాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల మాజీ విద్యార్థిని మౌనిక ఫస్టియర్ ఎంపీసీలో 470 మార్కులకుగాను 465 మార్కులు సాధించినట్లు పాఠశాల పీఈటీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆర్టీటీ సెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విజయవాడ చైతన్య కళాశాలలో చదువుతోందన్నారు. బత్తలపల్లికి చెందిన షేక్ ఆయేషా మీరా సెకండియర్‌లో 962 మార్కులు సాధించినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు.

సత్తాచాటిన వాసవి జూనియర్ కళాశాల విద్యార్థులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని శ్రీ వాసవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటినట్లు కళాశాల డైరెక్టర్లు ఈశ్వరయ్య, భాస్కర్‌రెడ్డి, శివశంకర్ తెలిపారు. ఫస్టియర్‌లో 87 శాతం, సెకండియర్‌లో 92 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంపీసీలో వర్షిత(987), సానియా(986), కీర్తన(986), అఖిల(985), సుప్రియ(985), సిరి(985),బైపీసీలో శాంతియ(987), దివ్య(984), కీర్తి(983), ప్రథమ సంవత్సరం ఎంపీసీలో దీక్షిత(465), వర్ష(465), బైపీసీలో దీపిక(433), అక్షయ(431), కీర్తన(431), ఎంఈసీలో ఫర్జానా(485), సీఈసీలో రుచితబాయి(487), మౌనిక(484),సుమలత(483) మార్కులు సాధించారని తెలిపారు.

సాయికృప జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

శ్రీ సాయికృప జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటినట్లు కళాశాల కరస్పాండెంట్ క్రిష్ణతేజ, డైరెక్టర్లు భగవంతరెడ్డి, పురుషోత్తంరెడ్డి, డోలా పెద్దిరెడ్డి, చంద్రశేఖర్, చాంద్‌బాషా శనివారం తెలిపారు. ఎంపీసీలో వేమంత్(987), నితిన్‌సాయికుమార్‌రెడ్డి(987), ఎం.హేమంత్(983), వినోద్(982), ఆయేషా(978)సిఇసి విభాగంలో రవి(957), బైపీసీలో యమున(906), ఫస్టియర్ ఎంపీసీలో బాలాజి(463), పార్థసారథి(462), భరత్‌కిశోర్(462), వినయ్(460), సీఈసీలో నేహ(452), నందిని(443) మార్కులు సాధించారన్నారు.

పుట్టపర్తి అర్బన్: జగరాజుపల్లి వద్ద ఉన్న మోడల్‌స్కూల్ విద్యార్థులు సెకండియర్‌లో 76 మంది విద్యార్థులకు గాను 26 మంది, ఫస్టియర్‌లో 54 మందికిగాను 37 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేష్‌బాబు తెలిపారు. ఎంపీసీలో జయంత్‌నాయక్ 932, బైపీసీలో ఘర్షిత 911, నందిని బాయి 910 మార్కులు సాధించారు. ఫిస్టయర్ ఎంపీసీలో శ్రావణి 432, ఝాన్సీ 424, దివ్యశ్రీ 420 మార్కులు సాధించినట్లు చెప్పారు.

తనకల్లు: ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండియర్‌లో 83 మంది విద్యార్థులకుగాను 76 మంది ఉత్తీర్ణులు(91.5 శాతం) అయ్యారని ప్రిన్సిపాల్ చెన్నకేశవులు తెలిపారు. ఫస్టియర్‌లో మొత్తం 126 మంది విద్యార్థులకు గానూ 71 మంది ఉత్తీర్ణులు(56.3 శాతం) అయ్యారన్నారు. సీఈసీ విద్యార్థినీ ఉస్మాన్ గనీ 940, బైపీసీలో సుబేర 926, ఎంపీసీలో మహమ్మద్ జునైద్ 887 మార్కులు సాధించారన్నారు. కేజీబీవీ ఇంటర్ ఫస్టియర్‌లో 82 శాతం, సెకండియర్‌లో 99 శాతం బాలికలు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ అమీదా బీ తెలిపారు.

తలుపుల: ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫస్టియర్‌లో 98 మందికిగాను 50 మంది, సెకండియర్‌లో 78 మందికిగాను 75 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. డి.తేజశ్విని 969 మార్కులు సాధించిందన్నారు. కేజీబీవీ ఫస్టియర్‌లో 21 మందికిగాను 11 మంది, సెకండియర్‌లో 22 మందికి 22 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ మోహనమ్మ తెలిపారు.

తాడిమర్రి: ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఫస్టియర్‌లో 57 మందికిగాను 30 మంది, సెకండియర్‌లో 26 మందికిగాను 20 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సురేష్‌బాబు తెలిపారు. కేజీబీవీలో ఫస్టియర్‌లోలో 37 మందికిగాను 28 మంది, సెకండియర్‌లో 24 మందికిగాను 24 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఓ తెలిపారు.

చెన్నేకొత్తపల్లి: కేజీబీవీలో ఇంటర్ ఫస్టియర్‌లో 33 మందికిగాను 20 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ సువర్ణ తెలిపారు.

కనగానపల్లి: స్థానిక మోడల్ స్కూల్‌లో సీనియర్ ఇంటర్మీడియట్‌లో 50 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రవికిరణ్ తెలిపారు

ఇంటర్ ఫలితాల్లో 'మంగళకర' జయకేతనం


సంబరాలు చేసుకుంటున్న మంగళకర విద్యార్థులు

శనివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో జగరాజుపల్లి వద్ద ఉన్న మంగళకర ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభచాటారు. సెకండియర్‌లో 365 మంది విద్యార్థులకు గాను 302 మంది, సెకండియర్‌లో 324 మంది విద్యార్థులకు గాను 221 మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ సురేష్, ఆర్యప్రకాష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీసీలో తౌఫిక్ 978 , ధనుష్, 975, కార్తీక్‌రెడ్డి 962, బైపీసీలో రక్షిత 956, శశికళ 939, సీఈసీలో సాయి దీపిక 941 మార్కులు సాధించారన్నారు. ఫస్టియర్ ఎంపీసీలో నాగలక్ష్మి 463, గీతిక 461, సుమిత్ర 459, బైపీసీలో సోఫియా 420, నవ్యశ్రీ 419, ఎంఈసీలో చంద్రకళ 458, సీఈసీలో ధ్యాన్‌చంద్ 431, హరిప్రసాద్ 430 మార్కులు సాధించినట్లు చెప్పారు.

సత్తాచాటిన గిరిజన బిడ్డలు


బైపీసీ గ్రూప్‌లో సత్తాచాటిన విద్యార్థులు

కదిరి అర్బన్: అలీపూర్ తండా వద్ద ఉన్న గిరిజన గురుకుల ప్రతిభా కళాశాల విద్యార్థులు ఇంటర్ సెండియర్ ఫలితాల్లో సత్తాచాటారు. బైపీసీ గ్రూప్‌లో మూడే చామంతి 982, మూడే రాణి 969, బుక్యా నాగేశ్వరి 953, సాయితేజస్విని 952, జయంతి 949 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ గ్రూప్‌లో మేఘన 949, పూజిత 929, మల్లేశ్వరీ 913 సాధించారు. కళాశాల సెకండియర్‌లో 98.50 శాతం, ఫస్టియర్‌లో 76.38 శాతం మంది పాసయ్యారు.

యూటీఎఫ్ చైతన్యసదస్సు జయప్రదం చేయండి

ధర్మవరం అర్బన్: పీఆర్‌సీ సాధన, ఆర్థిక బకాయిల చెల్లింపు కోసం తలపెట్టిన చైతన్య సదస్సును విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి కోరారు. పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం చైతన్య సదస్సు ఆహ్వాన కరపత్రాలను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ సాధన కోసం కర్నూలులో ఈనెల 13న నిర్వహించే ప్రాంతీయ చైతన్య సదస్సులో సత్యసాయి జిల్లా నుంచి యూటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణనాయక్, పట్టణ అధ్యక్షుడు జింక హరికృష్ణ, మున్సిపల్ కన్వీనర్ బిల్లే రామంజనేయులు, హరిశంకర్, ఆంజనేయులు, హెచ్.రామంజనేయులు, ప్రదీప్, మొహినిద్దిన్, బాలాజి, యూనస్, ఇర్ఫాన్ అలి, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ధర్మవరం అర్బన్: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశామని డిప్యూటీ డీఎంహెచ్ఓ సెల్వియా సలోమన్, వైద్యురాలు శ్వేత, ఆర్టీసీ డీఎం సత్యనారాయణ, యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర శనివారం తెలిపారు. యువర్స్ ఫౌండేషన్ సహాయ కార్యదర్శి గర్రె రమేష్‌బాబు, చార్టెడ్ ప్రెసిడెంట్ పోలా ప్రభాకర్, కౌన్సిలర్ కేతా లోకేష్, సభ్యులు సత్రసాల మల్లికార్జున, సూపర్‌వైజర్ అన్న లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గ్రామసిరి సొసైటీ కార్యాలయం ప్రారంభం

చెన్నేకొత్తపల్లి: టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గ్రామసిరి సొసైటీ నూతన కార్యాలయాన్ని శనివారం సంస్థ వ్యవస్థాపకులు మేరీ, బబ్లూ గంగూలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామసిరి సొసైటీని 2010లో ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి నిరుపేద కూలీల అభివృద్ధి కోసం ఈ సొసైటీ కృషి చేస్తోందని తెలిపారు. ప్రోగ్రాం మేనేజర్లు శ్రీకాంత్, రమేష్, జయశ్రీ, విభ, సుకన్య పాల్గొన్నారు.